
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5
అల్లూరి సీతారామరాజు జిల్లా వార్తలు
శుక్రవారం 9 ఫిబ్రవరి 2024



మన్యంలో వైసీపీకి షాక్

సీనియర్ నేత, ట్రైకార్ మాజీ చైర్మన్ బుల్లిబాబు పార్టీకి గుడ్‌బై

- పార్టీలో తనకు ప్రాధాన్యం లేదని ఆవేదన
- రెబల్‌గా బరిలో దిగే అవకాశం?

(ఆంధ్రజ్యోతి- పాడేరు)

ఇప్పటికే పాడేరు, అరకులోయ అసెంబ్లీ స్థానాల్లో ఇన్‌చార్జుల మార్పులతో అంతర్గతంగా ఇబ్బందులను ఎదుర్కొంటున్న వైసీపీకి మరో షాక్ తగిలింది.



సతకా బుల్లిబాబు

నియోజకవర్గంలో బలమైన సామాజిక వర్గానికి చెందిన ఆ పార్టీ సీనియర్ నేత, ట్రైకార్ మాజీ చైర్మన్ సతకా బుల్లిబాబు వైసీపీని వీడుతున్నట్టు ప్రకటించారు. పాడేరు మండలానికి చెందిన సతకా బుల్లిబాబు గతంలో కాంగ్రెస్ పార్టీ నేత. అయితే వైఎస్ రాజశేఖరెడ్డి మరణానంతరం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పెట్టిన వైఎస్సార్ కాంగ్రెస్‌లో చేరి కీలక నేతగా కొనసాగుతున్నారు. ఈ క్రమంలో వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత గిరిజన సంక్షేమశాఖలో ప్రతిష్ఠాత్మకమైన ట్రైబల్ కార్పొరేషన్(ట్రైకార్)కు చైర్మన్‌గా చేశారు. గతేడాది ఆగస్టుతో ఆయన పదవీ కాలం పూర్తయింది. దీంతో ట్రైకార్ చైర్మన్ పదవీకాలాన్ని మరో ఆరు నెలలు పొడిగించుకునేందుకు ప్రయత్నించారు. అదే క్రమంలో పాడేరు అసెంబ్లీ ఇన్‌చార్జి అయ్యేందుకు విశ్వప్రయత్నాలు చేసినప్పటికీ ఫలితం దక్కలేదు. దీంతో ఆయన వైసీపీని వీడి రెబల్‌గా బరిలోకి దిగేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

పార్టీలో తగిన గుర్తింపు లేకనే..

వైసీపీ ప్రారంభం నుంచి పార్టీలో సీనియర్ నేతగా వున్నప్పటికీ తనకు తగిన గుర్తింపు లేనందునే పార్టీని వీడుతున్నానని ట్రైకార్ మాజీ చైర్మన్ సతకా బుల్లిబాబు గురువారం విలేకరులకు తెలిపారు. పార్టీలో సీనియర్ నేతగా వున్నప్పటికీ నియోజకవర్గంలోని తన పార్టీకి చెందిన నేతలు సహకరించని కారణంగా తన క్యాడర్‌కు ఎటువంటి సాయం లేకపోయానని, ఆఖరికి గతేడాది ఆగస్టుతో ట్రైకార్ చైర్మన్ పదవీ కాలం ముగిసినా పొడిగించుకోలేకపోయాయని అయన ఆవేదన వ్యక్తం చేశారు. అది నుంచి ఏజెన్సీలో వైసీపీ పటిష్ఠానికి, పార్టీ గెలుపునకు కృషి చేసిన తనకు తగిన గుర్తింపు లేనందునే పార్టీని వీడుతున్నానని పేర్కొన్నారు. భవిష్యత్తు కార్యాచరణపై తన క్యాడర్‌తో చర్చించి త్వరలోనే నిర్ణయాన్ని ప్రకటిస్తానని ఆయన తెలిపారు.

పాడేరు మండలం మారుమూల దబ్బగరువు గ్రామం



దబ్బగరువు.. కనీస వసతులు కరువు

రోడ్డు, తాగునీరు లేని గిరిజన గ్రామం
పట్టించుకోని పాలకులు

(పాడేరు- ఆంధ్రజ్యోతి)

వైసీపీ పాలనలో గిరిజన ప్రాంతాలు కనీస అభివృద్ధికి నోచుకోలేదన్న విమర్శలకు బలం చేకూర్చేలా పాడేరు మండలంలోని మారుమూల సలుగు పంచాయతీ దబ్బగరువు గ్రామం ఉంది. ఈ గ్రామానికి రహదారి, తాగునీటి సదుపాయం లేదు. ఈ గ్రామాన్ని పాలకులు పట్టించుకున్న పాపానపోలేదు.



అడవి దాటుకుంటూ దబ్బగరువు వెళుతున్న గ్రామస్థులు

పాడేరు మండలంలో మారుమూల సలుగు పంచాయతీ దబ్బగరువు గ్రామంలో కనీస సదుపాయాలు లేక గిరిజనులు అవస్థలు పడుతున్నారు. ఇదే పరిస్థితి ఏజెన్సీ వ్యాప్తంగా వందల సంఖ్యలోని గిరిజన పల్లెల్లో ఉంది. సలుగు పంచాయతీ దబ్బగరువు గ్రామంలో సుమారుగా 50 గిరిజన కుటుంబాలకు చెందిన 250 మంది జీవిస్తున్నారు. కానీ ఆ గ్రామానికి కనీసం రోడ్డు సదుపాయం లేదు. అలాగే తాగునీటి వసతులు, అంగన్ వాడీ కేంద్రానికి భవనం వంటివి లేవు. దీంతో బాహ్యప్రపంచంతో సంబంధం లేకుండా జీవించాల్సిన దుస్థితి ఏర్పడిందని దబ్బగరువు వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా రోడ్డు లేని కారణంగానే తమ గ్రామం కనీస అభివృద్ధికి నోచుకోవడం లేదంటున్నారు. పంచాయతీ కేంద్రం సలుగు గ్రామానికి తొమ్మిది కిలోమీటర్ల దూరంలో కొండల మధ్యలో వి.మాడుగుల మండలం కోనాం పంచాయతీకి చేరువలో దబ్బగరువు గ్రామం ఉంది. గతంలో ఆ ప్రాంతం వి.మాడుగుల అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఉండడంతో ఎవరూ పట్టించుకోని పరిస్థితి ఏర్పడింది. అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన తరువాత పాడేరు అసెంబ్లీ స్థానంలోకి చేరినప్పటికీ, మారుమూల ప్రాంతాల అభివృద్ధిపై పాలకులు అంతగా దృష్టి సారించకపోవడంతో దబ్బగరువు గ్రామం కనీస సదుపాయాలకు నోచుకోని దుస్థితి కొనసాగుతున్నది. రోడ్డు లేని కారణంగా కొండలు దాటుకుంటూ తాము పండించే వ్యవసాయ ఉత్పత్తులను ఇతర ప్రాంతాలకు రవాణా చేయలేకపోతున్నామని దబ్బగరువు గిరిజనులు అంటున్నారు. అలాగే ఇతర అభివృద్ధి విషయంలోనూ రోడ్డు లేని కారణంగా వెనుకబాటుకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి తమ గ్రామానికి రోడ్డు, ఇతర సదుపాయాలు కల్పించాలని దబ్బగరువు వాసులు కోరుతున్నారు.

డీఎస్సీ అభ్యర్థుల్లో ఆందోళన



టెట్, డీఎస్సీ వెంటవెంటనే నిర్వహించడంపై అభ్యంతరం

- ప్రభుత్వ తీరుపై మండిపాటు
- రెండింటి మధ్య కనీసం నెల రోజులు వ్యవధి ఉండాలని విజ్ఞప్తి
- వచ్చే నెల 14న టెట్ ఫలితాలు, 15 నుంచి డీఎస్సీ
- ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేస్తోందన్న ఉద్దేశంతోనే హడావుడి చేస్తున్నట్టుందని అభిప్రాయం
- న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామన్న నిరుద్యోగ జేఏసీ కన్వీనర్

విశాఖపట్నం, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం ప్రభుత్వం తగినంత వ్యవధి ఇవ్వకుండా టెట్, డీఎస్సీ నిర్వహించేందుకు సిద్ధం కావడంపై అభ్యర్థులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. వేర్వేరు సిలబస్ అయినందున రెండు పరీక్షల మధ్య కాస్త సమయం ఉండాలని, కానీ ప్రభుత్వం ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేస్తోందన్న ఉద్దేశంతో వెంటవెంటనే నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోందని మండిపడుతున్నారు. టెట్‌లో ఉత్తీర్ణులైనవారే డీఎస్సీ రాసేందుకు అర్హులు. అందువల్ల టెట్‌కు కూడా ప్రాధాన్యం ఉంది. ఇంకా ఉపాధ్యాయ నియామకాల్లో టెట్ మార్కులకు 20 శాతం వరకూ వెయిటేజీ ఉంటుంది. ఈ నేపథ్యంలో డీఎస్సీ రాసే అభ్యర్థులకు టెట్ అత్యంత కీలకం. అయితే టెట్, డీఎస్సీ పరీక్షల నిర్వహణ విషయంలో ప్రభుత్వం తొందరపాటుతో వ్యవహరిస్తోందని అభ్యర్థుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. టెట్‌కు హాజరుకానున్న అభ్యర్థుల నుంచి దరఖాస్తుల స్వీకరణ గురువారం నుంచి ప్రారంభమైంది. ఈనెల 18వ తేదీలోగా దరఖాస్తు చేసుకుంటే 27వ తేదీ నుంచి వచ్చే నెల తొమ్మిదో తేదీ వరకు రాత పరీక్ష నిర్వహిస్తారు. ఫలితాలు వచ్చే నెల 14న విడుదల చేస్తారు. సాధారణంగా టెట్ ఫలితాలు వెలువడిన తరువాతే డీఎస్సీ పరీక్షకు షెడ్యూల్ ఖరారు చేయాలి. రెండు పరీక్షల మధ్య కనీసం నెల నుంచి 45 రోజుల వ్యవధి ఉండాలి. కానీ వైసీపీ ప్రభుత్వం అందుకు భిన్నంగా నిర్ణయం తీసుకుంది. వచ్చే నెల 14న టెట్ ఫలితాలు వెలువడిన మరుసటిరోజు అంటే 15వ తేదీ నుంచి డీఎస్సీ రాత పరీక్షల నిర్వహణ ప్రారంభమవుతుంది. దరఖాస్తుల స్వీకరణ ఈనెల 12న ప్రారంభమై 22తో ముగియనున్నది. టెట్, డీఎస్సీ పరీక్షల సిలబస్ వేర్వేరుగా ఉంటుంది. టెట్‌లో ఉత్తీర్ణత సాధించడంతోపాటు మంచి మార్కులు వస్తేనే డీఎస్సీలో పోస్టు కొట్టేందుకు అవకాశం ఉంటుంది. అందువల్ల టెట్, డీఎస్సీ పరీక్ష మధ్య సమయం ఇవ్వకపోతే ఎలా?...అని అభ్యర్థులు ప్రశ్నిస్తున్నారు. ఈ నెల 27వ తేదీ టెట్, వచ్చే నెల 15వ తేదీ నుంచి డీఎస్సీ నిర్వహించబోతున్నారని...ఇంత తక్కువ వ్యవధిలో రెండు పరీక్షలకు ఎలా సిద్ధం కాగలమని అడుగుతున్నారు. ఆరేళ్ల తరువాత నిర్వహించనున్న డీఎస్సీకి తీవ్రమైన పోటీ ఉండనున్నందున అభ్యర్థులు ప్రణాళికాయుతంగా ప్రిపేర్ కావాలంటే తగినంత సమయం ఉండాలని డైట్ రిటైర్డు లెక్చరర్ ప్రభాకరరావు అభిప్రాయపడ్డారు. రెండు పరీక్షల మధ్య తగినంత సమయం ఇవ్వకపోతే అభ్యరులు తీవ్ర ఒత్తిడికి గురవుతాయని ఆందోళన వ్యక్తంచేశారు. ఈ నేపథ్యంలో టెట్, డీఎస్సీ పరీక్షల మధ్య తగినంత సమయం ఉండేలా ప్రభుత్వం, డీఎస్సీ షెడ్యూల్‌లో మార్పులు చేయాలని కోరుతూ కొందరు న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని నిరుద్యోగ జేఏసీ కన్వీనర్ హేమంత్‌కుమార్ స్పష్టంచేశారు. ఇంకా డీఎస్సీలో పోస్టులు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు.

కేకే లైన్‌లో పట్టాలు తప్పిన గూడ్స్ రైలు

- చిమిడిపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో వేకువజామున ఘటన
- ఆలస్యంగా నడిచిన పాసింజర్ రైలు
- మధ్యాహ్నం 3 గంటలకు సెక్షన్ పునరుద్ధరణ



చిమిడిపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో పట్టాలు తప్పిన గూడ్స్ రైలు

అరకులోయ, ఫిబ్రవరి 8: కొత్తవలస-కిరండోల్ (కేకే) రైల్వే లైనులో చిమిడిపల్లి స్టేషన్ సమీపంలో 70/28 కిలోమీటరు వద్ద గూడ్స్ రైలు పట్టాలు తప్పింది. ఈ ఘటన గురువారం తెల్లవారుజామున మూడు గంటల సమయంలో చోటు చేసుకుంది. దీంతో కేకే లైనులో గూడ్స్ రైళ్ల రాకపోకలు ఎక్కడికక్కడ నిలిచిపోగా, విశాఖపట్నం నుంచి కిరండోల్ వెళ్లే పాసింజరు రైలు ఆలస్యంగా నడిచింది. ఉదయం పది గంటలకు అరకులోయ రావాల్సిన పాసిం జర్ సాయంత్రం నాలుగు గంటలకు వచ్చింది. రైల్వే ఉన్నతాధికారులు...సిబ్బందితో అక్కడకు చేరుకుని మధ్యాహ్నం మూడు గంటలకల్లా ట్రాక్ పునరుద్ధరణ పనులు పూర్తిచేశారు.





నెలాఖరుకు వినియోగంలోకి వీడీవీకేలు

- జీసీసీ ఎండీ సురేశ్‌కుమార్



అంతాడ వీడీవీకే సభ్యులతో మాట్లాడుతున్న జీసీసీ ఎండీ సురేశ్‌కుమార్

కొయ్యూరు, ఫిబ్రవరి 8: కేంద్ర ప్రభుత్వ నిధులతో రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన వన్‌ధన్ వికాస కేంద్రాలు(వీడీవీకే) అన్నింటినీ ఈ నెలాఖరుకు వినియోగంలోకి తెచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని గిరిజన సహకార సంస్థ(జీసీసీ) ఎండీ జి.సురేశ్‌కుమార్ తెలిపారు. గురువారం మండలంలో మంజూరైన డౌనూరు, శరభన్నపాలెం, అంతాడ, మంప గంగవరం వీడీవీకేలను ఆయన సందర్శించారు. వాటి నిర్వహణకు అవసరమైన సామగ్రి, పెట్టుబడికి ఏ మేరకు నిధులు అవసరం తదితర విషయాలపై సంబంధిత సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన అంతాడలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 415 వీడీవీకేలను ఏర్పాటు చేయగా, వాటిలో 250 కేంద్రాలు పనిచేస్తున్నాయన్నారు. ప్రతీ కేంద్రానికి అవసరమైన యంత్రాలు, సభ్యులకు పెట్టుబడి తదితర అవసరాలకు గాను ఒక్కో వీడీవీకేకి రూ.15 లక్షలు వంతున కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. 415 వీడీవీకేల నిర్వహణకు ఆయా ప్రాంతాల్లో లభ్యమయ్యే ముడి సరకును వ్యాపారాల లావాదేవీలకు అనువుగా మలిచేందుకు అవసరమైన యంత్ర సామగ్రి ఏర్పాటు చేశామన్నారు. అయితే పెట్టుబడి నిధులు లేక, నిర్వహణపై సభ్యులకు శిక్షణ ఇచ్చినా తగిన అవగాహన లేక గత ఏడాదిగా 165 కేంద్రాలు వినియోగంలోకి రాకుండా ఉండిపోయాయన్నారు. వాటన్నింటికీ అవసరమైన ఏర్పాట్లు చేసి ఆయా కేంద్రాల ఇంప్లిమెంటేషన్ ఏజెన్సీగా జీసీసీ ఉన్నందున వాటిని ఈ నెలాఖరుకు వినియోగంలోకి తెచ్చేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ముఖ్యంగా వీటి నిర్వహణకు గాను సభ్యులకు పెట్టుబడి నిధులు రెండు, మూడు రోజుల్లో వారి ఖాతాల్లో జమ చేస్తున్నట్టు తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో జీసీసీ ద్వారా రూ.550 కోట్ల మేర వ్యాపార కార్యకలాపాలు చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకోగా, ఈ మార్చి నెలాఖరుకు ఈ లక్ష్యాన్ని అధిగమించేలా చర్యలు చేపట్టామన్నారు.

ఎంఎస్‌డబ్ల్యూలకు పదోన్నతి

రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన 21 మంది ఎంఎస్‌డబ్ల్యూలకు సేల్స్‌మన్లుగా పదోన్నతి కల్పించామని ఆయన తెలిపారు. వారం రోజుల వ్యవధిలో 45 మంది సేల్స్‌మన్లకు జూనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతి కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. సంస్థలో వివిధ స్థాయిల్లో ఉన్న సుమారు 200 ఖాళీ పోస్టుల భర్తీకి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని, వాటి నియామకాలకు ఆర్థికశాఖ అనుమతులు రావలసి ఉందన్నారు. జీసీసీ ఆధ్వర్యంలో ప్రస్తుతం 16 పెట్రోల్ బంకులు నిర్వహిస్తున్నామని, అదనంగా రాజవొమ్మంగి బ్రాంచి పరిధి జడ్డంగి, సీతంపేట పరిధి కొత్తూరులో త్వరలో రెండు బంకులు తెరిచేందుకు సిద్ధం చేశామన్నారు. 20 నుంచి 30 మధ్యలో ఎంఎల్‌ఎస్ పాయింట్ గోదాముల నిర్మాణాలకు రిజిస్ట్రేషన్ ఆఫ్ కో-ఆపరేటివ్ సొసైటీ నిధులు మంజూరుకు ప్రతిపాదనలు పంపామని, త్వరలో అవి మంజూరుకావచ్చునన్నారు. డౌనూరులో నిర్మించతలపెట్టిన కాఫీ పల్పింగ్ యూనిట్‌కు సంబంధించి భవన నిర్మాణాలకు, యంత్ర సామగ్రికి గాను అప్పట్లో రూ.3.5 కోట్ల మేర నిధులు మంజూరు కాగా, ప్రస్తుతం వాటి నిర్మాణ వ్యయం రూ.5 కోట్లకు పెరగడంతో నిర్మాణాల్లో జాప్యం జరిగిందన్నారు. పెరిగిన వ్యయం మేరకు నిధులు మంజూరు కావడంతో త్వరలో యంత్రాలు తెప్పించేందుకు సిద్ధం చేసి భవన నిర్మాణ పనులు ప్రారంభించామన్నారు. ప్రస్తుతం 10 వరకు జూనియర్ సేల్స్‌మన్, మరో నాలుగు డివిజనల్ మేనేజర్ పోస్టులు ఖాళీలున్నాయని, వాటి భర్తీకి ప్రభుత్వానికి నివేదించామన్నారు. కాగా ఈ సీజన్‌లో జీసీసీ ద్వారా కిలో రూ.280లు వంతున ధర చెల్లించి 1000 టన్నులు మేర కాఫీ కొనుగోలు లక్ష్యంగా నిర్దేశించుకోగా, ఇప్పటికి 320 టన్నులు కొనుగోలు చేశామన్నారు. ఆయన వెంట సీనియర్ మేనేజర్ శేఖర్, డివిజనల్ మేనేజర్ దేవరాజ్, హెడ్ ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ రమణమూర్తి, జూనియర్ మేనేజర్ సుబ్రహ్మణ్యం, స్థానిక బీఎం విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తగ్గని పొగమంచు

జి.మాడుగులలో 13.4 డిగ్రీలు నమోదు

పాడేరు, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): ఏజెన్సీలో కనిష్ఠ ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నప్పటికీ పొగమంచు ప్రభావం మాత్రం తగ్గడం లేదు. జి.మాడుగులలో 13.4, అరకులోయలో 14.1, పాడేరులో 14.8, ముంచంగిపుట్టులో 15.5, హుకుంపేటలో 15.8 డిగ్రీల సెల్సియస్ కనిష్ఠ ఉష్ణోగ్రతలు గురువారం నమోదయ్యాయి. దీంతో ఏజెన్సీలో తెల్లవారుజాము నుంచి ఉదయం తొమ్మిది గంటల వరకు దట్టంగా పొగమంచు కురిసింది. రోడ్డు స్పష్టంగా కనిపించకపోవడంతో హెడ్ లైట్లు వేసుకుని వాహనాలు రాకపోకలు సాగించాల్సి వచ్చింది.



మంచులో లంబసింగి సంతకు వస్తున్న గిరిజనులు



పాడేరులో గురువారం ఉదయం పొగమంచు

జీకే వీధి, చింతపల్లిలో..

చింతపల్లి: మన్యంలో స్థిరంగా కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో చలి తీవ్రత మళ్లీ పెరిగింది. గురువారం జీకేవీధిలో 14.2, చింతపల్లిలో 15 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్టు స్థానిక ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం ఏడీఆర్ డాక్టర్ ఎం.సురేశ్‌కుమార్ తెలిపారు. ఉత్తరాది నుంచి వీస్తున్న గాలుల వల్ల గిరిజన గ్రామాల్లో చలి తీవ్రత అధికంగా ఉన్నది. చలితో పాటు మంచు అధికంగా కురుస్తున్నది. చింతపల్లి, లంబసింగి, తాజంగి, ఆర్‌వీనగర్, జీకేవీధి ప్రాంతాల్లో ఉదయం పది గంటల వరకు మంచు వీడడం లేదు.

పోలింగ్ కేంద్రాల్లో పూర్తి స్థాయిలో సదుపాయాలు

- అధికారులకు జేసీ భావన ఆదేశం



సమావేశంలో మాట్లాడుతున్న జేసీ భావన

చింతపల్లి, ఫిబ్రవరి 8: పోలింగ్ కేంద్రాల్లో పూర్తి స్థాయి సదుపాయాలు కల్పించాలని అధికారులను జాయింట్ కలెక్టర్ భావన ఆదేశించారు. గురువారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో బీఎల్‌వోలతో ఆమె సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ బీఎల్‌వోలు ప్రతి పోలింగ్ బూత్‌ని సందర్శించి అందుబాటులో ఉన్న సదుపాయాలపై ప్రత్యేక నివేదిక రూపొందించాలన్నారు. పోలింగ్ బూత్‌కి వెళ్లేందుకు సరైన మార్గం ఉండాలన్నారు.

అలాగే విద్యుత్, ఫ్యాన్లు, రక్షిత మంచి నీరు, మరుగుదొడ్లు సదుపాయాలు ఉండాలన్నారు. కనీస సదుపాయాలు లేని పోలింగ్ బూత్‌లను గుర్తించాలని చెప్పారు. రహదారి సౌకర్యం లేని పోలింగ్ కేంద్రాలు ఉంటే ముందుగా సమాచారం అందజేస్తే మార్పు చేస్తామన్నారు. బీఎల్‌వోలు పోలింగ్ బూత్‌ల సమగ్ర సమాచారం నివేదిక రూపంలో అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాధాకృష్ణమూర్తి, ఉప తహసీల్దార్ రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

క్రైం... crime news

అనుమానాస్పదంగా వ్యక్తి మృతి

» రేవుపోలవరం సముద్ర తీరం వద్ద మృతదేహం


రేవుపోలవరం సముద్రతీరం వద్ద సత్యనారాయణ మృతదేహం

ఎస్.రాయవరం, ఫిబ్రవరి 8: మండలంలోని రేవుపోలవరం సముద్ర తీరం వద్ద గురువారం ఉదయం ఓ వ్యక్తి అనుమానాస్పదంగా మృతి చెంది వున్నట్టు ఎస్ఐ విభీషణరావు తెలిపారు. దీనికి సంబంధించి ఆయన తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. రేవుపోలవరం సముద్ర తీరం వద్ద ఓ వ్యక్తి మృతదేహం ఉన్నట్టు అందిన సమాచారం మేరకు పోలీసులు ఆ ప్రదేశానికి వెళ్లారు. మృతుడి వివరాలు తెలియకపోవడంతో, మృతదేహం ఫొటో వాట్సాప్ గ్రూపుల్లో పోస్ట్ చేశారు. దాని ద్వారా అతను అనకాపల్లి మండలం కొత్తూరు గ్రామానికి చెందిన గైపూరి సత్యనారాయణ(40)గా గుర్తించారు. దీంతో అతని కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి అది సత్యనారాయణ మృతదేహంగా నిర్ధారించారు. బుధవారం సాయంత్రం ఫోన్ చేసి ఎక్కడున్నావని అడిగితే రేవుపోలవరం సముద్ర తీరం వద్ద ఉన్నట్టు సత్యనారాయణ బదులిచ్చాడని అతని కుటుంబ సభ్యుడు తెలిపారు. కాగా సత్యనారాయణ ఒంటిపై డ్రాయర్ తప్ప ఆ చుట్టు పక్కల అతని దుస్తులు గాని, ఫోన్ గాని లేకపోవడం, అక్కడ బైక్ తప్ప ఇంకేమి లేకపోవడంపై కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేశారు. వారి ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. సత్యనారాయణకు వివాహం కాలేదని, తన సోదరుడితో కలిసి పని చేస్తుంటాడని ఎస్ఐ తెలిపారు.

మద్యం తాగొద్దని తల్లి మందలించిందని ఆత్మహత్య

బుచ్చెయ్యపేట, ఫిబ్రవరి 8: అతిగా మద్యం సేవించవద్దని తల్లి మందలించడంతో మనస్తాపానికి గురైన కుమారుడు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటనకు సంబంధించి ఎస్ఐ డి.ఈశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలో ఎల్.సింగవరం గ్రామానికి చెందిన సాయికుమార్(22) ఏ పనిచేయకపోగా మద్యానికి అలవాటుపడ్డాడు. దీంతో అతిగా మద్యం సేవిస్తే ఆరోగ్యం పాడవుతుందని తల్లి మందలించింది. దీంతో మనస్తాపం చెందిన సాయికుమార్ బుధవారం వడ్డాది రెవెన్యూ పరిధిలోని ఒక సరుగుడు తోటలోకి వెళ్లి గడ్డి నివారణకు వాడే రసాయన మందు తాగాడు. అపస్మారక స్థితిలో వున్న ఇతనిని సమీపంలోని రైతులు గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. దీంతో కుటుంబ సభ్యులు వెళ్లి చికిత్స నిమిత్తం విశాఖ కేజీహెచ్‌కు తరలించారు. చికిత్స పొందుతూ గురువారం మృతిచెందాడు. ఇతని సోదరుడు గణేశ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

ఉపాధి పనుల్లో మార్గదర్శకాలు పాటించలేదు

» డ్వామా అధికారులపై కేంద్ర బృందం అసహనం


తాటిపర్తిలో కందకం పనులను పరిశీలిస్తున్న కేంద్ర బృందం

రావికమతం, ఫిబ్రవరి 8: జాతీయ ఉపాధి హామీ పథకం అమలులో కేంద్ర ప్రభుత్వ నినిర్దేశించిన మార్గదర్శకాలను పూర్తిస్థాయిలో పాటించలేదంటూ కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ బృందం, స్థానిక అధికారులపై ఒకింత అసహనం వ్యక్తం చేసింది. ఢిల్లీ నుంచి వచ్చిన సంజోలి గుప్తా, అజయ్ పల్లేతోపాటు ఇతర అధికారుల బృందం మండలంలోని చీమలపాడు పంచాయతీ తాటిపర్తి, టి.అర్జాపురం గ్రామాల్లో పర్యటించారు. తాటిపర్తిలో ఉపాధి హామీ పథకం కింద నిర్మించిన మట్టిరోడ్డు, కందకాల తవ్వకం పనుల పరిశీలించారు. ఉపాధి హామీ పథకం మార్గదర్శకాలను ఎందుకు పాటించలేదని స్థానిక అధికారులను, సిబ్బందిని ప్రశ్నించారు. కొండప్రాంతం కావడంతో పనుల వివరాలను అప్‌లోడ్ చేయడానికి సాంకేతిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు తెలిపారు. అనంతరం పనులు చేసే ప్రదేశాల్లో ఎదుర్కొంటున్న సమస్యల గురించి కూలీలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధి పనులు చేయాలంటే ఎవరిని అడుగుతారు, ఏటా 150 రోజులపాటు పనులు కల్పిస్తున్నారా, ఏయే పనులు చేస్తున్నారు, ఈ పనులు గ్రామానికి, మీకు ఎంతమేర ఉపయోగపడుతున్నాయి, రోజుకు ఎంత కూలి వస్తున్నది.. తదితర వివరాలు అడిగారు. వారంలో ఏడు రోజులు పనులు చేస్తే నాలుగు రోజులు మస్తర్లు వేస్తున్నారని పలువురు కూలీలు చెప్పగా, దీనిపై డ్వామా సిబ్బందిని కేంద్ర బృందం ప్రశ్నించింది. ఇది కొండ ప్రాంతం కావడంతో నిర్దేశిత కొలతల ప్రకారం పనులు చేయలేకపోతున్నారని, అందువల్ల ఏడు రోజుల పనిని నాలుగు రోజులకు లెక్కకట్టి రోజుకు రూ.250 వరకు కూలి వచ్చేలా చేస్తున్నామని సిబ్బంది బదులిచ్చారు. తమ జీడిమామిడి తోటల్లో తుప్పలు తొలగింపు, రింగ్ ట్రెంచ్ పనులను ఉపాధి పథకం కింద చేసుకునే అవకాశం కల్పించాలని తాటిపర్తికి చెందిన పలువురు గిరిజనులు కోరారు. పొలం గట్లు, రింగ్‌ట్రెంచ్‌ల ఏర్పాటుకు అవకాశం కల్పిస్తామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ ఇ.సందీప్, ఎలమంచిలి, అనకాపల్లి,మాడుగుల క్లస్టర్ల ఏపీడీలు శ్రీనివాస్, మణికుమార్, శ్రీనివాస్, ఏపీవో వెంకటప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

చోడవరంలో బ్రాహ్మణ శంఖారావం రేపు

చోడవరం, ఫిబ్రవరి 8: రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన ఆధ్వర్యంలో ఈ నెల 10వ తేదీన చోడవరంలో బ్రాహ్మణ శంఖారావం సభ నిర్వహిస్తున్నట్టు బ్రాహ్మణ సంఘటన ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు అందుకూరి కిరణ్‌కుమార్, ఉపాధ్యక్షుడు ముక్కవిల్లి సీతారామమూర్తి తెలిపారు. ఈ సమావేశానికి బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వేమూరి ఆనంద్‌సూర్య, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావుతోపాటు, చోడవరం, మాడుగుల నియోజకవర్గాలకు చెందిన టీడీపీ, జనసేన నాయకులు ముఖ్యఅతిథులుగా హాజరవుతున్నట్టు పేర్కొన్నారు.

కేకే లైన్‌లో డబ్లింగ్ పనులపై డీఆర్ఎం సమీక్ష


పనులపై అధికారులతో చర్చిస్తున్న డీఆర్ఎం సౌరభ్ ప్రసాద్

విశాఖపట్నం, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): కొత్తవలస - కిరండోల్ (కేకే) లైనులో డబ్లింగ్ పనులపై డీఆర్ఎం సౌరభ్ ప్రసాద్ సీనియర్ అధికారులతో కలిసి గురువారం తనిఖీలు నిర్వహించారు. అరకులో అమృత్ స్టేషన్ పనులను పరిశీలించారు. మౌలిక వసతులపై ఆరా తీశారు. 12 మీటర్ల వెడల్పున నిర్మించనున్న ఫుట్ ఓవర్ బ్రిడ్జి స్థలాన్ని పరిశీలించారు. దర్లిపుట్ స్టేషన్‌లో భద్రత అంశాలను పరీక్షించారు. స్టేషన్ మాస్టర్ భవనంలో వెలుతురు కోసం పలు సూచనలు ఇచ్చారు.

చికెన్ ధరలు	
బ్యాగ్	రూ.లలో
రైతు ధర	112.00
లైవ్ ధర	132.00
విత్ స్కిన్	234.00
స్కిన్ లెస్	244.00

కోడి గుడ్లు (నెక్)	
వంద గుడ్లు	రూ.లలో
విశాఖపట్నం	555
విజయనగరం	559
శ్రీకాకుళం	559

లోపూడిలో పడకేసిన అభివృద్ధి

అసంపూర్తిగా సచివాలయం, ఆర్‌బీకేల భవన నిర్మాణాలు

- బిల్లులు మంజూరు కాకపోవడంతో రెండేళ్ల క్రితం పనులు ఆపేసిన కాంట్రాక్టర్లు
- చిన్నపాటి అద్దె భవనాల్లో కార్యాలయాలు
- ఇబ్బంది పడుతున్న ఉద్యోగులు, ప్రజలు
- పునాది గోతులకే పరిమితమైన ఆరోగ్య ఉప కేంద్రం భవనం
- వృథాగా చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం
- ఊరు చివర రహదారి పక్కన చెత్త డంపింగ్
- ఎస్సీ కాలనీలో రెండేళ్ల నుంచి మరమ్మతులకు నోచుకోని తాగునీటి పథకం మోటారు


పునాది గోతులు దాటని ఆరోగ్య ఉపకేంద్రం భవన నిర్మాణం


బంగారుమెట్ట ఎస్సీ కాలనీలో నిరుపయోగంగా ఉన్న రక్షిత మంచినీటి పథకం ట్యాంకు


చిన్నపాటి అద్దె భవనంలో నడుస్తున్న గ్రామ సచివాలయం


అసంపూర్తిగా గ్రామ సచివాలయం భవనం.. రెండేళ్ల నుంచి ఇదే పరిస్థితి

బుచ్చెయ్యపేట, ఫిబ్రవరి 8: మండలంలోని లోపూడి పంచాయతీలో అభివృద్ధి పనులు పూర్తిగా పడకేశాయి. మూడున్నరేళ్ల క్రితం నిర్మాణ పనులు ప్రారంభించిన గ్రామ సచివాలయం, ఆర్‌బీకేల భవనాలు ఇంతవరకు అందుబాటులోకి రాలేదు. లోపూడి శివారు బంగారుమెట్టలో ఆరోగ్య ఉప కేంద్రం భవనం పునాదుల్లోనే ఆగిపోయింది. ఇక్కడే ఎస్సీ కాలనీలో రక్షిత మంచినీటి పథకం మోటారు రెండేళ్ల క్రితం పాడైపోయింది. ఇంతవరకు బాగుచేయించలేదు. చెత్త నుంచి సంపద తయారీకి గత ప్రభుత్వ హయాంలో కేంద్రం నిర్మించగా, దానిని నిరుపయోగంగా వుంచేశారు. వీధుల్లో సేకరించిన చెత్తను గ్రామం చివర రోడ్డు పక్కనే పడేస్తున్నారు.

బిల్లులు రాక.. ఆగిన భవనాలు

లోపూడి పంచాయతీలో గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రానికి భవనాలు నిర్మించడానికి మూడేళ్ల క్రితం నిధులు మంజూరయ్యాయి. రెండు అంతస్థులతో సచివాలయం భవన నిర్మాణ పనులు మొదలుపెట్టారు. శ్లాబులు, గోడల నిర్మాణం పూర్తయ్యింది. బిల్లు మంజూరు కాకపోవడంతో కాంట్రాక్టర్ పనులు ఆపేశారు. సుమారు రెండేళ్ల నుంచి పనుల్లో ఎటువంటి కదలిక లేదు. రైతు భరోసా కేంద్రం పరిస్థితి కూడా ఇంచుమించు ఇదే విధంగా వుంది. గ్రామ సచివాలయం, ఆర్‌బీకేలు చిన్నపాటి అద్దె భవనాల్లో నడుస్తున్నాయి. సచివాలయానికి వసతి చాలకపోవడంతో కొంతమంది ఉద్యోగులు భవనం ఆవరణలో చెట్టు కింద విధులు నిర్వహిస్తున్నారు. సచివాలయంలో వివిధ పనుల కోసం వెళ్లే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

లోపూడి శివారు బంగారుమెట్టలో ఆరోగ్య ఉప కేంద్రం (వెల్‌నెస్ సెంటర్) భవన నిర్మాణానికి ఏడాది క్రితం పనులు మొదలుపెట్టారు. అయితే అప్పటికే సచివాలయం, ఆర్‌బీకేలకు భవన నిర్మాణ పనులు చేపట్టిన కాంట్రాక్టర్‌కు బిల్లులు రాకపోవడం, వెల్‌నెస్ సెంటర్ భవనం నిర్మాణ పనుల టెండర్ పొందిన కాంట్రాక్టర్.. పునాదులకు గోతులు తీసి వదిలేశారు.

బంగారుమెట్టలో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని తెలుగుదేశం హయాంలో నిర్మించారు. కానీ పంచాయతీ అధికారులు దీనిని వినియోగించకుండా నిరుపయోగంగా వదిలేశారు. వీధుల్లో సేకరించిన చెత్తాచెదారాన్ని ఊరు చివర రోడ్డు పక్కన పడేస్తున్నారు. చెత్తాచెదారం కుళ్లిపోయి తీవ్ర దుర్వాసన వస్తున్నదని స్థానికులు వాపోతున్నారు.

బంగారుమెట్ట ఎస్సీ కాలనీలో రక్షిత మంచినీటి పథకం మోటారు రెండేళ్ల క్రితం మరమ్మతులకు గురైంది. ఇంతవరకు బాగు చేయించకపోవడంతో తాగునీటి కోసం కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.


బంగారుమెట్టలో ప్రధాన రహదారి పక్కన పేరుకుపోయి చెత్త

మెగా డీఎస్సీ కోసం డీవైఎఫ్ఐ ఆందోళన

» నెహ్రూచౌక్‌లో అర్ధ నగ్నంగా రాస్తారోకో, భిక్షాటన

అనకాపల్లి టౌన్, ఫిబ్రవరి 8: మెగా డీఎస్సీ కోసం డీవైఎఫ్ఐ నాయకులు గురువారం వినూత్నరీతిలో ఆందోళన చేపట్టారు. ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి నెహ్రూచౌక్ వరకు అర్ధనగ్నంగా నిరసన ప్రదర్శన చేపట్టి నెహ్రూచౌక్‌లో రాస్తారోకో చేశారు. అలాగే భిక్షాటన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి రామన్న మాట్లాడుతూ డీఎస్సీ పోస్టుల సంఖ్య పెంచి నోటిఫికేషన్ సమయం పెంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సమస్యను పరిష్కరించకుంటే ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం నిరుద్యోగులను భిక్షమెత్తుకునేలా చేసిందని ఆరోపించారు. డీఎస్సీ పోస్టులను 25 వేలకు పెంచి మెగా డీఎస్సీని విడుదల చేయాలని, 117 జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షుడు చింతకాయల శివాజీ, కార్యదర్శి ఎస్‌వీ నాయుడు మాట్లాడుతూ మెగా డీఎస్సీ కోసం లక్షలాది మంది నిరుద్యోగులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే సుమారు 25 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉండగా, కేవలం 6100 పోస్టులు మాత్రమే భర్తీ చేస్తామని ప్రకటించడం సరైన నిర్ణయం కాదన్నారు. అలాగే అప్రంటీస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నాయకులు నాని, దేముడు, తరుణ్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

రుద్రభూమి ప్రహరీ గోడ నిర్మాణ పనులు నిలిపివేత

అచ్యుతాపురం, ఫిబ్రవరి 8: ఆవరాజాం రుద్రభూమి చుట్టూ ప్రహరీ నిర్మాణాన్ని ఆపాలని రెవెన్యూ అధికారులు గ్రామపెద్దలను ఆదేశించారు. ఆవరాజాం రుద్రభూమి చుట్టూ ప్రహరీ నిర్మాణం వివాదాస్పదంగా మారింది. రుద్రభూమికి ప్రహరీ సాకుతో గ్రామ పెద్దలు ఒక రియల్టర్‌కి మేలు చేకూరే విధంగా చర్యలు చేపట్టారంటూ గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. 'రుద్రభూమి నుంచి రియల్టర్ రోడ్డు' శీర్షికన ఈ నెల 5న 'ఆంధ్రజ్యోతి'లో వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. దీనిపై ఆర్ఐ సోమేష్‌కుమార్ విచారణ జరిపి ప్రహరీని వెంటనే ఆపాలని గ్రామ పెద్దలను ఆదేశించారు. పాఠశాలతో పాటు గ్రామ ప్రధాన రహదారిని ఆనుకొని రుద్రభూమి ఉందని ఆర్జీ పెడితే గ్రామానికి దూరంగా రుద్రభూమికి స్థలాన్ని కేటాయిస్తామని గ్రామ పెద్దలకు తెలిపారు. రుద్రభూమి చుట్టూ ప్రహరీ నిర్మిస్తే కూల్చివేస్తామని హెచ్చరించారు. దీంతో రుద్రభూమికి ప్రహరీ నిర్మాణం నిలిచిపోయింది.

అల్లూరి పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి

» రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ శంకరరావు


అల్లూరి సమాధి వద్ద నివాళులు అర్పిస్తున్న రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ శంకరరావు

కృష్ణాదేవిపేట, ఫిబ్రవరి 8 : రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డీవీజీ శంకరరావు గురువారం గొలుగొండ మండలం కృష్ణాదేవిపేటలోని అల్లూరి సీతారామరాజు, గంటందొరల సమాధులను సందర్శించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బ్రిటీష్ పాలకులపై చిన్న వయస్సులోనే వీరోచితంగా పోరాడి ప్రాణ త్యాగంచేసిన గొప్పవ్యక్తి అల్లూరి సీతారామరాజు అని కొనియాడారు. అటువంటి మహనీయులను అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. పార్కులో సమస్యల పరిష్కారానికి, మరింత అభివృద్ధి చేయడానికి ప్రభుత్వంతో మాట్లాడి నిధులు మంజూరుకు తనవంతు కృషి చేస్తానని చెప్పారు. ఆయన వెంట నర్సీపట్నం ఆర్‌డీవో హెచ్‌వీ జయరామ్, ఇన్‌చార్జి తహసీల్దారు ఆనంద్, టీడబ్ల్యూఓ వి.నాగశిరీషా, వైసీపీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షురాలు లోచల సుజాత, నర్సీపట్నం రూరల్ సీఐ బి.హరి, తదితరులు వున్నారు.

ఆశ కార్యకర్తల ఆందోళన

» ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద రాస్తారోకో

అనకాపల్లి టౌన్, ఫిబ్రవరి 8: జిల్లా వ్యాప్తంగా ఆశ కార్యకర్తలపై పోలీస్ నిర్బంధాన్ని ఖండిస్తూ గురువారం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఆశ కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. రాస్తారోకో చేసి నిరసన తెలియజేశారు. ఆశ కార్యకర్తలను నిర్బంధించి భయభ్రాంతులకు గురిచేయడం తగదని వక్తలు పేర్కొన్నారు. నక్కపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని కాగిత టోల్‌గేటు వద్ద అరెస్టు చేసిన ఆశ కార్యకర్తలను బుధవారం అర్ధరాత్రి ఒంటి గంట వరకు రోడ్డుపై ఉంచడం దారుణమన్నారు. కనీసం మహిళా పోలీసులు లేకుండా పురుష పోలీసులను కాపలా పెట్టడం ఘోరమన్నారు. ఆశ కార్యకర్తలు విపరీతమైన పనిభారంతో మానసిక ఒత్తిడికి గురవుతున్నారన్నారు. శాంతియుతంగా నిరసన తెలియజేసేందుకు వెళుతున్న వారిని నిర్బంధించడం హక్కులను హరించడమేనని, రానున్న ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి సరైన గుణపాఠం చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మజ్జి నాగశేషు, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆర్.శంకరరావు, కోశాధికారి శ్రీనివాసరావు, ఆశ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు సూర్యకళ, భవాని, నాగమణి, వెంకటలక్ష్మి, గోవింద తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణహిత ప్లాంట్‌గా ఎన్‌టీపీసీ సింహాద్రి

- » ప్లాంట్‌లో కాలుష్యస్థాయి తగ్గింపునకు చర్యలు
- » త్వరలో గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టుకు శంకుస్థాపన
- » ఎన్‌టీపీసీ సింహాద్రి బీయూహెచ్ సంజయ్‌కుమార్ సిన్హా



సమావేశంలో మాట్లాడుతున్న ఎన్‌టీపీసీ సింహాద్రి ప్రాజెక్టు బిజినెస్ యూనిట్ హెడ్ సంజయ్‌కుమార్ సిన్హా

అనకాపల్లి, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): పర్యావరణహిత ప్లాంట్‌గా అభివృద్ధి చేసేందుకు అవసరమైన ప్రణాళికలు అమలు చేస్తున్నామని, ఎన్‌టీపీసీ సింహాద్రి ప్రాజెక్టు ఆధ్వర్యంలో త్వరలో గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయనున్నట్టు ఎన్‌టీపీసీ సింహాద్రి బిజినెస్ యూనిట్ హెడ్ (బీయూహెచ్) ప్రాజెక్టు సంజయ్‌కుమార్ సిన్హా తెలిపారు. ప్లాంట్‌లో కాలుష్య స్థాయిని తగ్గించేందుకు అవసరమైన అన్నిరకాల చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. గురువారం గాజువాకలోని ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పరవాడలో ఎన్‌టీపీసీ సింహాద్రి ప్రాజెక్టును పర్యావరణహిత ప్లాంట్‌గా అభివృద్ధి చేసేందుకు అవసరమైన ప్రణాళికలు అమలు చేస్తున్నామని తెలిపారు. విశాఖలో నిర్వహించిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో రాష్ట్ర ప్రభుత్వంతో కుదుర్చుకున్న ఎంఓయూలో భాగంగా త్వరలోనే ప్రతిష్ఠాత్మక గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్ట్‌కు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. దీనికి సంబంధించి వివిధ దేశాలకు చెందిన నిపుణులతో కన్సల్టెన్సీ కోసం ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. ప్లాంట్‌లో కాలుష్యస్థాయిలను తగ్గించేందుకు చేపట్టిన హరితహారంలో భాగంగా నాలుగు ఫ్లూ గ్యాస్ డీసల్ఫరైజేషన్(ఎఫ్‌జీడీ) యూనిట్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇప్పటికే యూనిట్-4లో ఒక ఎఫ్‌జీడీ ఏర్పాటు చేశామని, మిగిలిన మూడు యూనిట్లు ఈ ఏడాది అక్టోబరు నాటికల్లా పూర్తిచేస్తామని వివరించారు. ఈ నాలుగు యూనిట్లలో ఎఫ్‌జీడీలు ఏర్పాటుచేసిన తరువాత సల్ఫర్ డయాక్సైడ్ స్థాయిలు 90 నుంచి 95 శాతం తగ్గుతాయని తెలిపారు. ఇప్పటికే సమీప గ్రామాల్లో సీఎస్ఆర్ నిధులతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, పునరుత్పాదక ఇంధన వనరులతో వీధి దీపాల్ని కూడా ఏర్పాటుచేశామన్నారు. త్వరలోనే ఎన్‌టీపీసీకి సంబంధించిన అన్ని భవనాలపైన రూఫ్‌టాప్ సోలార్ విద్యుత్ వ్యవస్థను ఏర్పాటుచేసి 2.1 మెగావాట్ల విద్యుత్పత్తికి ప్రణాళికలు సిద్ధంచేశామని తెలిపారు. బూడిద (ఫ్లైయాష్) నిర్వహణ విషయంలో 100 శాతం సఫలీకృతమవుతున్నామని, చుట్టుపక్కల గ్రామాలకు బూడిద కాలుష్యం వెళ్లకుండా చర్యలు చేపట్టామన్నారు. పిట్టవానిపాలెంలో కాలుష్యానికి సంబంధించిన కేసును నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కొట్టివేసినట్టు ఆయన తెలిపారు.

పెరుగుతున్న విద్యుత్ వినియోగం

దేశవ్యాప్తంగా విద్యుత్ వినియోగం పెరుగుతున్న తరుణంలో ప్లాంట్ సామర్థ్యానికి అనుగుణంగా ఉత్పత్తి పెంచేలా టార్గెట్ నిర్దేశించుకున్నామని ఆయన చెప్పారు. దేశంలో 8 నుంచి 10 శాతం విద్యుత్ వినియోగం పెరిగిందన్నారు. ప్రస్తుతం ప్లాంట్‌లో 65-70 శాతం విద్యుత్ ఉత్పత్తి జరుగుతోందని, 2024-25లో 75 శాతం ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ప్రస్తుతం బొగ్గు కొరత అనేది లేదని, ఉత్పత్తికి అవసరమైన నిల్వలు ఉన్నాయని తెలిపారు. దక్షిణాది రాష్ట్రాల్లో విద్యుత్ సరఫరా చేసే విషయంలో ఎన్‌టీపీసీ కీలకంగా వ్యవహరిస్తోందన్నారు. ఈ సమావేశంలో ఓ అండ్ ఎం జీఎం డీపీ పాత్రా, ఆపరేషన్స్ జీఎం టీఆర్ రాజగోపాలన్, టెక్నికల్ సర్వీసెస్ జీఎం పద్మప్రియ, హెచ్‌ఆర్ హెడ్ బీబీ పాత్రా, ఏజీఎం డాక్టర్ విజయన్ పాల్గొన్నారు.

వసతి గృహాల్లో సమస్యలు వాస్తవమే

- » పరిష్కరించాలని ప్రభుత్వానికి నివేదిస్తా
- » రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ శంకరరావు
- » జోగంపేట హాస్టల్‌లో కరెంట్ షాక్‌తో మృతిచెందిన విద్యార్థి కుటుంబానికి పరామర్శ
- » వసతిగృహం సందర్శన.. అధ్వానంగా ఉందని అధికారులపై అసహనం


జోగంపేట హాస్టల్‌లో విద్యుదాఘాతంతో మృతిచెందిన విద్యార్థి కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎస్టీ కమిషన్ చైర్మన్ శంకరరావు

గొలుగొండ, ఫిబ్రవరి 8: సంక్షేమ వసతిగృహాల్లో సమస్యలు విలయతాండవం చేస్తున్నాయని, వాటిని పరిష్కరించాలని ప్రభుత్వానికి నివేదిక అందిస్తామని రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డీవీజీ శంకరరావు చెప్పారు. ఈ నెల 4వ తేదీన పాతమల్లంపేట పంచాయతీ శివారు బుడ్డడపాడు గ్రామానికి చెందిన దావీద్‌రాజ్(12) అనే గిరిజన విద్యార్థి విద్యుదాఘాతంతో మృతిచెందిన జోగంపేటలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతిగృహాన్ని ఆయన గురువారం సందర్శించారు. గదుల్లో వేలాడుతున్న విద్యుత్ వైర్లను పరిశీలించారు. హాస్టల్ గదుల్లో విద్యుత్ వైరింగ్ అస్తవ్యస్తంగా వుందని, మరుగుదొడ్ల నిర్వహణ అధ్వానంగా వుందని సాంఘిక సంక్షేమ శాఖ అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. అనంతరం మృతిచెందిన విద్యార్థి స్వగ్రామం బుడ్డడపాడు వెళ్లారు. బాలుడి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. విద్యార్థి తల్లిదండ్రులను ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, ప్రభుత్వం నుంచి పరిహారం మంజూరుకు కృషిచేస్తానని చెప్పారు. విద్యుత్ షాక్ కారణంగా విద్యార్థి మరణానికి కారకులైన అధికారులపై చర్యలు తీసుకునేలా ప్రభుత్వానికి నివేదిక అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా బుడ్డడపాడులో ఎన్నోఏళ్లుగా ప్రభుత్వ భూములు సాగుచేసుకుంటున్న గిరిజనులకు పట్టాలు మంజూరు చేయాలని సీపీఐ జిల్లా సమితి సభ్యుడు జి.రాధాకృష్ణ, వివిధ సంఘాల నాయకులు సాపిరెడ్డి నారాయణమూర్తి, అడిగర్ల రాజు, తదితరులు స్థానిక గిరిజనులతో కలిసి ఎస్టీ కమిషన్ చైర్మన్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం ఆర్‌డీవో జయరామ్, డీటీ ఆనందరావు, ఎంపీపీ గజ్జలపు మణికుమారి, పాతమల్లంపేట సర్పంచ్ మామిడి ఆదిలక్ష్మి, నాయకులు లెక్కల సత్యనారాయణ, లోచల సుజాత, తదితరులు పాల్గొన్నారు.

నేడు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ

అనకాపల్లి కలెక్టరేట్, ఫిబ్రవరి 8: జాతీయ నులిపురుగుల నివారణ దినం సందర్భంగా శుక్రవారం జిల్లాలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేస్తున్నట్టు డీఎంహెచ్‌వో డాక్టర్ ఎ.హేమంత్ తెలిపారు. 1-2 ఏళ్ల పిల్లలకు సగం మాత్రను, 2-3 సంవత్సరాల పిల్లలకు పూర్తి మాత్రను నీటిలో కరిగించి తాగించాలన్నారు. మూడు నుంచి 19 ఏళ్లలోపు వారు మాత్రను పూర్తిగా చప్పరించేటట్టు చూడాలన్నారు. మధ్యాహ్నం భోజనం చేసిన అరగంట తరువాత మాత్ర వేయాలన్నారు.

ఇంటి స్థలాన్ని లాగేసుకున్నారు

- » వైసీపీ నాయకులు కక్ష సాధింపు
- » వితంతువు ఆవేదన.. న్యాయం చేయాలని వినతి


ఇంటి స్థలం పట్టా చూపుతున్న కనక

అచ్యుతాపురం రూరల్, ఫిబ్రవరి 8: వైఎస్సార్ గృహ నిర్మాణ పథకంలో భాగంగా అధికారులు తనకు 72.6 చదరపు గజాల స్థలానికి పట్టా ఇచ్చి వైసీపీ నాయకుల ప్రోద్బలంతో తిరిగి తీసేసుకున్నారని ఓ వితంతువు ఆవేదన వ్యక్తం చేసింది. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆదేశించినా అధికారులు పట్టించుకోవడం లేదని, తనకు న్యాయం చేయడం లేదని వాపోయింది. దీనికి సంబంధించి బాధితురాలు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. మండలంలోని ఖాజీపాలేనికి చెందిన నిరుపేద మహిళ గనిశెట్టి కనక.. భర్త మృతి చెందడంతో కుమార్తెతో నివాసముంటోంది. వైఎస్సార్ గృహ నిర్మాణ పథకంలో భాగంగా ఆమె స్థానిక ఎమ్మెల్యే చేతుల మీదుగా స్థలం పట్టాను అందజేశారు. అయితే ఆమె గత ఎన్నికల్లో వైసీపీకి ఓటు వేయలేదనే నెపంతో వైసీపీ నాయకులు అధికారులపై ఒత్తిడి తెచ్చి ఆమెకు ఇచ్చిన పట్టాను తిరిగి తీసేసుకున్నాడు. దీంతో ఆమె పట్టా జెరాక్సు కాపీలతో అధికారుల వద్దకు వెళ్లి వేడుకున్నా ఫలితం లేకపోయింది. గత ఏడాది జిల్లా పర్యటనకు వచ్చిన సీఎం జగన్‌ను కలిసి తన పరిస్థితిని తెలియజేసింది. సీఎం వెంటనే స్పందించి ఆమెకు పట్టాను తిరిగి ఇవ్వాలని, స్థలం కేటాయించాలని కలెక్టర్‌ను ఆదేశించారు. అయితే అధికారులు ఇప్పటి వరకు ఆమెకు పట్టాను తిరిగి ఇవ్వలేదు. పైగా ఆ స్థలంలో వైసీపీ నాయకులు నిర్మాణానికి పూను కున్నారు. సీఎం ఆదేశించినా అధికారులు స్పందించకపోవడంపై గ్రామస్థులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా కలెక్టర్, ఉన్నతాధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని బాధితురాలు కనక వేడుకుంటోంది.

నిరసనల హోరు

కూలీ రేట్లు పెంచాలని జీసీసీ హమాలీల ఆందోళన



చలో కలెక్టరేట్‌లో భాగంగా ర్యాలీ నిర్వహిస్తున్న హమాలీలు

పాడేరు రూరల్, ఫిబ్రవరి 8 : గిరిజన సహకార సంస్థ గోడౌన్‌లలో పనిచేస్తున్న హమాలీల ఎగుమతి, దిగుమతి కూలీ రేట్లు పెంచాలని డిమాండ్ చేస్తూ గురువారం ఏఐటీయూసీ ఆధ్వ ర్యంలో చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జీసీసీ డీఎం కార్యాల యం నుంచి మెయిన్ బజారు, అంబేడ్కర్ కూడలి, సినిమాహాలు సెంటర్, పీటీడీ కాంప్లెక్స్ మీదుగా కలెక్టర్ కార్యాలయం వరకు రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరే కంగా నినాదాలు చేస్తూ భారీ ర్యాలీని చేప ట్టారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మన్మథరావు మాట్లాడుతూ ఎగుమతి, దిగుమతి రేట్లు పెంచాలని, కనీస వేతనం అమలు చేయాలని, ఇన్సూరెన్స్ కల్పించాలని, గ్రాడ్యుటీ, హెల్త్ కార్డులు తదితర సౌకర్యాలను తక్షణమే కల్పించాల్సిందిగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాడేరు డివిజన్ పరిధిలోని పదకొండు మండలాల జీసీసీ హమాలీలు పాల్గొన్నారు.


ఎస్‌ఈ ప్రశాంత్‌కుమార్‌కు వినతిని అందిస్తున్న కాంట్రాక్టు కార్మికులు

జెన్‌కో కాంట్రాక్టు కార్మికులు గళం

▸▸ ఎస్‌ఈ కార్యాలయం ముందు బైఠాయింపు

సీలేరు, ఫిబ్రవరి 8 : ఏపీ జెన్‌కోలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ గురువారం ఇక్కడ ఆందోళన చేప ట్టారు. యునైటెడ్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్, సీఐటీయూ ఏపీ స్ట్రగులు కమిటీ పిలుపు మేరకు సీలేరు, డొంకరాయిలకు చెందిన ఏపీ జెన్‌కో కాంట్రాక్టు కార్మికులు సీలేరులోని రామాలయం సెంటర్ వద్ద గల సీఐటీయూసీ కార్యా లయం నుంచి ఎర్ర జెండాలు చేతబట్టి నినాదాలు చేస్తూ జెన్‌కో ఎస్‌ఈ కార్యాల యం వరకు ర్యాలీగా విచ్చేశారు. అనంతరం అక్కడ బైఠాయించారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, సీలేరులో పీస్ వర్కర్లుగా పని చేస్తున్న 12 మంది కాంట్రాక్టు కార్మికులను మ్యాన్ పవర్‌గా మార్చాలని కోరారు. అనంతరం సీలేరు కాంప్లెక్సు ఎస్‌ఈ కేకేవీ ప్రశాంత్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ గౌరవాధ్యక్షుడు ఎస్‌కే సుభాన్, సీలేరు బ్రాంచి కాంట్రాక్టు వర్కర్స్ సీఐటీయూసీ అధ్యక్షుడు బి.లక్ష్మణ్, కార్యదర్శి టి.విష్ణుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు పటిష్ఠ చర్యలు

▸▸ అధికారుల సమావేశంలో జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్

రంపచోడవరం, ఫిబ్రవరి 8: రానున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతా వరణంలో నిర్వహించేందుకు పటిష్ఠమైన చర్యలు చేపడుతున్నట్లు అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ చెప్పారు. రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయంలో ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనర్లకు గురువారం ఈవీఎం, వీవీ ప్యాట్స్‌పై కలెక్టర్ అవగాహన కల్పిం చారు. ఐటీడీఏ పీవోలు సూరజ్ గనోరే, కావూరి చైతన్య, సబ్ కలెక్టరు ఎస్.ప్రశాంత్‌కుమార్ కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ ఎన్నికల సరళిపై 66 పేజీల హ్యాండ్ బుక్ రూపొందించినట్లు తెలిపారు. ఎన్నికలు జరిగే రోజున ఫ్లయింగ్ స్క్వాడ్స్‌ను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. సెక్టారు అధికారులకు ఎన్నికల సరళిపై శిక్షణ ఇవ్వనున్నామన్నారు. ఏడు పోలింగ్ కేంద్రాలకు ఒక సెక్టారు అధికారిని నియమించినట్లు తెలిపారు. దివ్యాంగులు ఓటు హక్కు వినియోగించుకొనేందుకు ప్రత్యేక సదుపాయం కల్పించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్లు వీవీ రమణ, చెల్లయ్య, సువర్ణ, ఫణి, పీఎస్ కుమార్, డీటీలు ఎస్‌వీవీ సత్యనారాయణ, సుబ్బారావు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ విఘ్నేష్, సీనియర్ అసిస్టెంట్లు ఇందిరాబాయి, లక్ష్మణ్ పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

▸▸ 'ప్రేరణ'లో గిరిజన యువతకు ఎస్పీ తుహిన్ సిన్హా పిలుపు

▸▸ 'టాటా ఎలక్ట్రానిక్స్' ఇంటర్వ్యూల్లో 250 మంది ఎంపిక


గిరిజన యువతను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎస్పీ తుహిన్ సిన్హా

పాడేరు రూరల్, ఫిబ్రవరి 8 : గిరిజన యువత అత్యాధునిక సాంకేతిక పరి జ్ఞానాన్ని అందిపుచ్చుకుని, తద్వారా ఉజ్వల భవిష్యత్తు పొందాలని ఎస్పీ తుహిన్ సిన్హా అన్నారు. నిరుద్యోగ గిరిజన మహిళలకు కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా టాటా ఎలక్ట్రానిక్స్ సంస్థలో టెక్నికల్ అసిస్టెంట్ ఉద్యోగాల కోసం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గురువారం పాడేరులో నిర్వహించిన ప్రేరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గిరిజన నిరుద్యోగ యువత ఉన్నత చదువులు చదువుకున్నప్పటికీ సరైన మార్గ నిర్దేశం, నైపుణ్యం లేక గ్రామాల్లోనే ఉండిపోతున్నారన్నారు. వారందరికీ స్వయం ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రేరణ కార్యక్రమం స్వయం ఉపాధి, ఉద్యోగ అవకాశాలను కల్పిస్తున్నామన్నారు. ఈ ఎంపికల ప్రక్రియ కు పాడేరు, హుకుంపేట, జి.మాడుగుల, డుంబ్రిగుడ, అరకు, అనంతగిరి, పెదబ యలు, ముంచంగిపుట్టు మండలాలకు చెందిన 320 మంది యువతులు హాజరు కాగా, 250 మంది ఎంపికైనట్టు చెప్పారు. వీరికి తమిళనాడులోని హోసూర్ టౌన్‌లో ఉన్న టాటా ఎలక్ట్రానిక్స్ సంస్థకు పంపనున్నట్టు చెప్పారు. అన్ని అలవెన్స్‌లతో కలిపి నెలకు రూ. 18 వేలు వేతనం అందిస్తారన్నారు. సంస్థ రెగ్యులర్ ఉద్యోగుల మాదిరి గానే పీఎఫ్, మెడికల్, ఇతర సౌకర్యాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ కె.ధీరజ్, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

'షర్మిల పర్యటనను విజయవంతం చేయండి'

సీలేరు, ఫిబ్రవరి 8 : పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పర్యటనను అంతా విజయవంతం చేయాల్సిందిగా డీసీసీ కార్యదర్శి కారే శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు శుక్రవారం ఇక్కడ జీకేవీధి మండలం సీలేరు, ధారకొండ, గుమ్మిరేవులకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు.చింతపల్లిలో శనివారం షర్మిల పర్యటించనున్నారన్నారు. పీసీసీ అధ్యక్షురాలిగా తొలిసారిగా ఇక్కడకు విచ్చే స్తున్న ఆమెకు ఘన స్వాగతం పలకాలన్నారు. ఈ కార్యక్రమంలో గుమ్మిరేవుల, దుప్పులవాడ మాజీ సర్పంచ్‌లు బాబూరావు, అల్యంకి రాజు, ధారకొండ, సీలేరు కాంగ్రెస్ నాయకులు రాంబాబు, మల్లుదొర, ఎం.సత్తిబాబు, వానపల్లి అప్పారావు తది తరులు పాల్గొన్నారు.

గిరి గ్రామాల అభివృద్ధికి కృషి : జడ్పీ చైర్‌పర్సన్


రహదారి పనులకు శంకుస్థాపన చేస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ సుభద్ర

ముంచంగిపుట్టు, ఫిబ్రవరి 8 : మారుమూల గిరిజన గ్రామాల్లో సైతం మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని జడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర తెలిపారు. మండలంలోని కుమడ పంచాయతీ కెందుగూడ నుంచి శిరిలిమెట్ట, బూసి పుట్టు పంచాయతీ తుడుమురాయి నుంచి సరియాపల్లి వరకు, ఏనుగురాయి పం చాయతీ గాదెలబురుగు ప్రధాన రహదారి నుంచి అలబముల వరకు చేపట్టనున్న రహదారుల నిర్మాణ పనులకు గురువారం ఆమె శంకుస్థాపన చేసి మాట్లాడారు. పనులను సకాలంలో పూర్తిచేయాలని అధికారులు, కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఎంపీపీ ఎ.సీతమ్మ, వైస్ ఎంపీపీ ఎస్.భాగ్యవతి, కుమడ, బూసిపుట్టు, ఏనుగురాయి సర్పంచ్‌లు ఎం.ముత్తమ్మ, కె.రాజులమ్మ, ఎస్.నర్సింగరావు, ఎంపీటీసీ సభ్యులు రాములమ్మ, ఎం.సుబ్బలక్ష్మి, కమ్మల, వైసీపీ నాయకులు అరబీరు జగబంధు తదిత రులు పాల్గొన్నారు.

'మధ్యాహ్న భోజనానికి అడ్డంకులు'

కూనవరం, ఫిబ్రవరి 8: పాఠశాలలకు సకల సౌకర్యాలు కల్పిస్తున్నామని చెబుతున్న జగన్ ప్రభుత్వం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కూడా అందించలే కపోతోంది. గత నాలుగు నెలలుగా మండలంలోని పాఠశాలలకు మధ్యాహ్న భోజ న పథకానికి సంబంధించిన బియ్యం సరఫరా కావడం లేదు. దీంతో ఉపాధ్యా యులే తమ జేబులో డబ్బులు ఖర్చుపెట్టి విద్యార్థులకు భోజనం అందిస్తున్నారు. దీనిపై అనేకసార్లు ఎంఈవోను కలిసినా ప్రయోజనం లేకుండా పోతుందని ఉపాధ్యాయులు ఆరోపిస్తున్నారు. తమ చేత వేలిముద్రలు సైతం వేయించుకున్నా రని, బియ్యం సరఫరా చేస్తున్నట్లు లెక్కల్లో చూపుతున్నారని బియ్యం సరఫరా చేయకపోయిన పాఠశాలలో ఎక్కువ స్టాకు ఉన్నట్లు రికార్డులో నమోదు చేస్తున్నా రన్నారు. కాని పాఠశాలలో ఒక్కబియ్యం గింజ కూడా లేకుండా పోతుందని వారు ఆరోపించారు. ఎంఈవో బాలరాజును అడగగా ఎక్కడైనా పక్క పాఠశాలలో బియ్యం ఉంటే అప్పు తెచ్చుకోమని వాట్సాప్ ద్వారా మెసేజ్ పెడుతున్నారన్నారు.

గిరిజన కళాకారులకు పాటల పోటీలు

పాడేరు రూరల్, ఫిబ్రవరి 8 : గిరిజన కళాకారులను ప్రోత్సహించేందుకు ఆదివాసీ మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వ ర్యంలో పాటల పోటీలు నిర్వహించనున్నట్టు సంస్థ కార్యదర్శి కవెర్ల మన్మథరావు గురువారం తెలిపారు. ఆదివాసీ సం స్కృతి, జీవన విధానం, ఆదర్శగ్రామాలు, మహిళా ఔన్నత్యం, ఉపాధి, వలసలు, రహదారి సమస్యలు, గిట్టుబాటు ధరలు, దళారుల మోసం, ప్రభుత్వ పథకాలు అందకపో వడం, పోడు భూముల పట్టాలు వంటి సమస్యలను ప్రస్తావిస్తూ కళాకారులే స్వయంగా రాసే పాటలకు ప్రాధాన్యం ఇస్తామన్నారు. పూర్తి వివరాలకు 75699 66536 నంబరులో సంప్రదించాల్సిందిగా కోరారు.

రెండున్నరేళ్లుగా 'ఉపాధి' లేదు

▸▸ జీకే వీధి పంచాయతీ గిరిజనుల ఆవేదన

▸▸ సాంకేతిక సమస్యతో పనులు కల్పించడం లేదని ఆరోపణ

▸▸ ఉన్నతాధికారులు వెంటనే స్పందించాలని వేడుకోలు



జీకేవీధిలో ర్యాలీ చేస్తున్న గిరిజనులు, సీపీఎం నాయకులు

గూడెంకొత్తవీధి, ఫిబ్రవరి 8 : ఇక్కడి పంచాయతీ పరిధిలోని గిరిజ నులకు రెండున్నరేళ్లుగా ఉపాధి పనులు కల్పించడంలేదని ఆరోపిస్తూ గాలికొండ ఎంపీటీసీ సభ్యుడు, సీపీఎం నాయకుడు అంపురంగి బుజ్జి బాబు ఆధ్వర్యంలో గిరిజనులు గురువారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పూజారిపాకలు నుంచి మండల పరిషత్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి, ఎంపీడీవో ఉమామహేశ్వరరావుకు వినతి పత్రం అందజేశారు. అనంతరం బుజ్జిబాబు మాట్లాడుతూ జీకేవీధి పంచాయతీ పరిధిలోని 28 గిరిజన గ్రామాల ఆదివాసీల వివరాలు ఆన్‌లైన్‌లో కనిపిం చడం లేదనే సాకుతో రెండున్నర ఏళ్లుగా వీరికి ఉపాధి పనులు కల్పించ డం లేదన్నారు. దీనిపై గిరిజనులు పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ సాంకేతిక సమస్య పరిష్కారం కాలేదని వాపోయారు. ఈ విషయాన్ని అధికార వైసీపీకి చెందిన ప్రజాప్రతినిధుల వద్ద మొరపెట్టు కున్నా ఫలితం లేకపోయిందన్నారు. ప్రస్తుతం ఉపాధి పనులు లేక గిరిజ నులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్టు చెప్పారు. అలాగే తాజాగా కేంద్ర ప్రభుత్వం పీవీటీజీలకు పక్కా గృహాలను మంజూరు చేసిందని, ఈ నిధులు పంపిణీ కావాలంటే జాబ్ కార్డు కచ్చితంగా ఉండాలన్న నిబం ధన ఉందన్నారు. ప్రస్తుతం ఈ పంచాయతీ పరిధిలో గిరిజనులకు జాబ్ కార్డులు యాక్టివ్‌లో లేకపోవడం వల్ల పక్కా గృహాలను పొందే అవకా శాన్ని కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారు లు స్పందించి గిరిజనులకు ఉపాధి పనులను కల్పించాలని డిమాండ్ చే శారు. ఈ ఆందోళన కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు కొర్ర బాలయ్య, ముర్ల చంటిబాబు, పరమేశ్వరరావులతో పాటు పెద్దసంఖ్యలో గిరిజనులు పాల్గొన్నారు.

ఆశ కార్యకర్తల అరెస్టు అన్యాయం


సీహెచ్‌సీ ముందు ఆందోళన చేస్తున్న ఆశ వర్కర్లు

ముంచంగిపుట్టు, ఫిబ్రవరి 8 : చలో విజయవాడ నిరసన కార్యక్రమానికి వెళుతున్న ఆశ కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ గురు వారం ఇక్కడి సీహెచ్‌సీ ముందు వారు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ, గిరిజన సంఘాల నాయకులు మాట్లాడుతూ న్యాయమైన డిమాండ్ల సాధనకు ఆశ కార్యకర్తలు చేస్తున్న ఆందోళనను ప్రభుత్వం పోలీసుల ద్వారా అణగదొక్కడం దారుణమన్నారు. ఎన్నికల ముందు జగన్ చేపట్టిన పాదయాత్ర లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, కనీస వేతనం నెలకు రూ.26 వేలు చేయాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు కె.త్రినాథ్, ఎం.ఎం.శ్రీను, కె.శంకరరావుతో పాటు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీతోనే గిరిజన గ్రామాల అభివృద్ధి

▸▸ 'బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ'లో నాయకులు


చింతపల్లి : కొమ్మంగిలో మాట్లాడుతున్న టీడీపీ ప్రతినిధి సుబ్బారావు

చింతపల్లి, ఫిబ్రవరి 8 : గిరిజన గ్రామాలు అభివృద్ధి చెందాలంటే టీడీ పీ అధికారంలోకి రావాలని ఆ పార్టీ ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి కొట్ట గుళ్లి సుబ్బారావు అన్నారు. మండలంలోని యర్రబొమ్మలు, కొమ్మంగి గ్రా మాల్లో మాజీ మంత్రి మత్స్యరాస మణికుమారి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో మాట్లా డారు. ఒక్క ఛాన్స్ అంటూ ప్రజలను ప్రాధేయపడిన జగన్‌రెడ్డి అధికారం లోకి వచ్చాక రాష్ట్రాభివృద్ధిని విస్మరించారన్నారు. గిరిజన ప్రాంతా లపై నిర్లక్ష్యం చూపారని ఆరోపించారు. టీడీపీ హయాంలో ప్రవేశపెట్టిన పది హేను పథకాలను వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. ఆదివాసీలకు తిరి గి సంక్షేమ పథకాలు అందాలన్నా, ఏజెన్సీ అభివృద్ధి చెందాలన్నా చంద్ర బాబు ముఖ్యమంత్రి అయితేనే సాధ్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్ర మంలో సీనియర్ నాయకుడు బేరా సత్యనారాయణ పడాల్ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

సంతబయలు, దబ్బాపుట్టు గ్రామాల్లో ....

పాడేరు రూరల్ : మండలంలోని గుత్తులపుట్టు పంచాయతీ సంతబ యలు, దబ్బాపుట్టు గ్రామాల్లో గురువారం బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకుడు కిల్లు వెంకట రమేష్‌నాయుడు మాట్లాడుతూ వైసీపీ అరాచక పాలనకు అంతా రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. అనంతరం 400 మంది వైసీపీ నాయకులు, కార్యకర్తలు టీడీపీలో చేరడంతో వారందరికీ కండు వాలు కప్పి ఆహ్వానించారు. టీడీపీ నాయకులు అడపా నర్సింహ మూర్తి నాయుడు, ముదువా వెంకటేశ్వర్లు, బాకూరు బాలరాజు, సీదరి తౌడయ్య, మజ్జి భీమేష్, శోభ శ్రీనివాసరావు పాల్గొన్నారు.


టీడీపీలో చేరిన వారితో రమేష్‌నాయుడు తదితరులు

బడ్జెట్ అంతా అంకెల గారడీయే!

▸▸ అంచనాలు కొండంత.. ఖర్చు చేసింది గోరంత

▸▸ టీడీపీ పాడేరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఈశ్వరి


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి

పాడేరు రూరల్, ఫిబ్రవరి 8 : ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రప్రసాద్ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ అంతా అం కెల గారడీయేనని టీడీపీ పాడేరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ గిడ్డి ఈశ్వరి అన్నారు. గురు వారం ఆమె ఇక్కడ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బు గ్గన ప్రకటించిన బడ్జెట్ కొండం త.. ఖర్చులు మాత్రం గోరం తలా ఉందని ఎద్దేవా చేశారు. వైసీపీ పాలనలో రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజ లకు అన్యాయమే జరిగిందన్నారు. గిరిజన ప్రాంతంలో నాణ్యమైన విద్య, వైద్యం అందని ద్రాక్షలా మారిందని వాపోయారు. జీకేవీధి మండలం మూలగరువు గ్రామంలో మేక మాంసం తిని అస్వస్థతకు గురైన పదకొండు మందికి మెరుగైన వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు బుక్కా జగదీశ్, జి.సింహాచలం, బర్సింగి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

'అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పాలన'


పార్టీలో చేరిన వారికి కండువా కప్పుతున్న విశ్వేశ్వరరాజు

జి.మాడుగుల, ఫిబ్రవరి 8 : మండలంలోని భీరం పంచాయతీ పరిధి తాడివీధి, భీరం గ్రామాల్లో వైసీపీ పాడేరు నియోజకవర్గ ఇన్‌చార్జి మత్స్యరాస విశ్వేశ్వరరాజు గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వ పాలన సాగుతు న్నట్టు చెప్పారు. అనంతరం పలువురు పార్టీలో చేరడంతో కండువాలు కప్పి ఆహ్వానించారు. వైస్ ఎంపీపీ సత్యనారా యణ, నాయకులు మత్స్య కొండంనాయుడు, సోమలింగం, చిన్నబాబు ఆచారి, కృష్ణమూర్తి, రత్నబాయి పాల్గొన్నారు.

అటవీ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించాలి

రంపచోడవరం, ఫిబ్రవరి 8 : గిరిజనులు సేకరి స్తున్న అటవీ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకుడు పల్లాల లచ్చిరెడ్డి డిమాండ్ చేశారు. వరి,జొన్న, మొక్కజొన్న కంది, మినుము, జనుము, జీడిమామిడి పిక్కలు తదితర పంటలకు స్వామినాథన్ కమిటీ సిఫారసు ప్రకారం మద్దతు ధర ప్రకటించి ప్రభుత్వం కొనుగోలు చేయాలన్నారు. చింతపండు కిలో రూ.250లు, జీడిమామిడి పిక్కలు కేజీ రూ.250లు, పసుపు కేజీ రూ.250లు నిర్ణయించి కొనుగోలు చేయాలన్నారు.

గిరిజన ప్రాంతాల్లో ఆలయ అభివృద్ధి పనులు

దేవీపట్నం, ఫిబ్రవరి 8: గిరిజన గ్రామాల్లో ఆలయ అభివృద్ధి పనులు జరుగుతున్నాయని విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన వ్యవస్థాపక అధ్యక్షుడు కంబాల శ్రీనివాసరావు అన్నారు. విలేకర్లతో గురువారం ఆయన మాట్లాడుతూ మైదాన ప్రాంతాలతో పాటు గిరిజన ప్రాంతాల్లో కూడా ఆలయ అభివృద్ధి పనులకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. గిరిజన గ్రామాల్లో పండుగలు చాలా అద్భుతంగా ఉంటాయని కొత్తపప్పు, భూదేవి పండుగ, గంగాలమ్మతల్లి పండుగలను గిరిజనులంతా కలిసి జరుపు కోవడం ఆనందదాయకమన్నారు.

పసుపు తవ్వకాల్లో గిరిజనులు నిమగ్నం


మూలగరువలో పసుపు కోసం తవ్వుతున్న గిరిజనులు

జి.మాడుగుల, ఫిబ్రవరి 8 : మండలంలోని పలు గ్రామాల్లో పసుపు తవ్వకాల పనుల్లో గిరిజనులు నిమగ్నమ య్యారు. మార్కెట్ ధర ఎలా ఉన్నా ప్రస్తుతం వారికి ఈ పంటే ఆధారంగా కావడంతో తవ్వకాలను చేపడుతున్నారు. గత ఏడాది కంటే ఈ యేడు కిలో పసుపు వంద రూపాయ లు చొప్పున దళారులు కొనుగోలు చేస్తున్నారు.

కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక


తోటవలసలో పర్యటిస్తున్న కాంగ్రెస్ నాయకులు

డుంబ్రిగుడ, ఫిబ్రవరి 8 : పోతంగి పంచాయతీ తోట వలస, పోతంగి గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకుడు, మాజీ ఎంపీపీ గంగాధరస్వామి ఆధ్వర్యంలో పలువురు గిరిజనులు కాంగ్రెస్‌లో చేరారు. వీరికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక హోదా కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. ఈ నెల పదో తేదీన చింతపల్లిలో పీసీసీ అధ్యక్షురాలు షర్మిల సభను అంతా విజ యవంతం చేయాల్సిందిగా కోరారు. పార్టీ నాయకులు సులో చన, బాబూరావు, దయానిధి, మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు జిల్లా క్రీడాకారులు పయనం


విశాఖలో జరగనున్న పోటీలకు ప్రత్యేక బస్సులో బయల్దేరుతున్న క్రీడాకారులు

పాడేరు రూరల్, ఫిబ్రవరి 8 : రాష్ట్ర ప్రభు త్వం నిర్వహించిన ఆడుదాం ఆంధ్రా జిల్లా స్థాయి క్రీడల్లో విజయం సాధించి, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన అల్లూరి జిల్లా క్రీడాకారు లను ప్రత్యేక బస్సులో విశాఖ తరలిస్తున్నట్టు జిల్లా క్రీడాభివృద్ధి సంస్థ అధికారి ఎ.జగన్మోహ న్‌రావు తెలిపారు. విశాఖపట్టణంలో శుక్రవారం నుంచి మంగళవారం వరకు జరగనున్న కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్ పోటీల్లో వీరు ఆడనున్నారన్నారు. క్రీడాకారులకు కలెక్టర్ సుమి త్‌కుమార్, డీఎల్‌డీవో, ఎస్‌జీఎఫ్‌ఐ కార్యదర్శి తదితరులు అభినందించారు.

'ఏకలవ్య' విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి



విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న సీఐ

▸▸ పాఠశాల వార్షికోత్సవంలో సీఐ రమేశ్

చింతపల్లి, ఫిబ్రవరి 8: ఏకలవ్య ఆదర్శ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహిం చాలని స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె.రమేశ్ అన్నారు. గురువారం పాఠశాలలో నిర్వహించిన ఐదో వార్షికోత్స వం, పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సభలో ముఖ్య అతిథిగా మాట్లాడారు. ఈ పాఠశాలలో నాణ్య మైన విద్యనందిస్తున్నట్టు చెప్పారు. వివిధ క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు జ్ఞాపికలు అందజేశారు.



డ్యాన్స్‌లు చేస్తున్న విద్యార్థినులు

అనంతరం విద్యార్థినీ, విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శ నలు అలరించాయి. ప్రిన్సిపాల్ అన్నామణి, ఏపీఆర్ కళాశాల ప్రిన్సిపాల్ రామేశ్వరం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.